



# వార్త మిర్రర్

మంగళవారం,
జనవరి 3, 2023

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





# దేశంలో మార్పు తెచ్చి చూపిస్తాం

- మహోజ్వల భారత్ కోసం బీఆర్ఎస్
- దేశంలో మార్పు తెచ్చి చూపిస్తాం.. కేసీఆర్ ఉద్ఘాటన
- రెండేండ్లలో వెలుగు జిలుగుల భారతం
- దేశమంతా రైతన్నలకు ఉచిత విద్యుత్తు
- ఏటా 25 లక్షల కుటుంబాలకు దళిత బంధు
- విశాఖ ఉక్కును, ఎల్ఐసీని మళ్లీ జాతీయీకరిస్తాం
- సంక్రాంతి పండుగ తర్వాత బీఆర్ఎస్ జోరు హోరు
- 4 వేలకు పైగా అసెంబ్లీ సీట్లన్నింటిలో పార్టీ నిర్మాణం
- మొత్తం 6,64,000 గ్రామాల్లోనూ పార్టీ కమిటీలు
- బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ స్పష్టీకరణ

**తెలంగాణలో కూడా కరెంటు లేకుండే. అనేక మంది రైతులు బాయిలకాడికి రాత్రి పూట పోయి పాము, తేలు కాట్లతో చచ్చిపోయారు. ఇప్పుడు ఎలా వస్తున్నది 24గంటల కరెంటు? కేసీఆర్ ఏం జేసిండు? కేసీఆర్ స్విచ్‌లో వేలు పెట్టిండా? ఒక్కటే..! ఒళ్లు వంచాలె. మెదడు కరగదీయాలె. తపన పడాలె. తపనపడే టీమును తయారు చేసుకోవాలె. అప్పుడు కచ్చితంగా సాధ్యమైతది. సాధ్యం కాని ప్రశ్నే లేదు. నెపాలు చెప్పేటోళ్లు నాయకులు కారు. - సీఎం కేసీఆర్**

హైదరాబాద్, జనవరి 2 : బీఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంచేశారు. మహోజ్వల భారత నిర్మాణమే బీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. వనరులు, వసతులు పుష్కలంగా ఉండి కూడా.. ఈ దేశ ప్రజలు ఎందుకు శిక్షించబడాలని, ఎందుకు వంచించబడాలని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథి తదితరులు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఏపీ శాఖను ప్రారంభించి కేసీఆర్ ప్రసంగించారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించలేదని ముఖ్యమంత్రి అన్నారు. అపార భౌగోళిక, వాతావరణ, మానవ వనరులున్న దేశం చేరుకోవాల్సిన స్థాయిని అందుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 41 కోట్ల ఎకరాల సాగుభూమి ఉన్నా ఇప్పటికీ పామాయిల్, కందిపప్పు దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. ఈ దుస్థితి ఇంకా కొనసాగాలో,

(మిగతా 2వ పేజీలో)




## డ్రగ్స్ సప్లయర్ మొహిత్ అరెస్ట్

- ఎపికి చెందిన మన్యం కృష్ణ కిషోర్ రెడ్డి కూడా అరెస్ట్
- డ్రగ్స్ సరఫరాపై కూపీ లాగుతున్న పోలీసులు




## నా ఫోన్‌ను హ్యాక్ చేస్తున్నారు

ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ ఆరోపణలు

## రాష్ట్రంలో 35వేల కోట్ల పంచాయితీ నిధుల మళ్లింపు

- ధర్నాలను అడ్డుకుంటే నిజాలు దగవు
- కాంగ్రెస్ నేతలను వెంటనే విడుదల చేయాలి
- సర్పంచ్‌ల నిధులను విడుదల చేసి నిజాయితీ చాటాలి
- నల్లగొండ కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్ డిమాండ్






## నోట్ల రద్దు.. సరైనదే

- ఫలితాలను బట్టి నిర్ణయాన్ని తప్పు పట్టలేం
- లక్ష్యాలు సాధించారా లేదా అన్నది ఇప్పుడు అసంబద్ధం
- ఆర్థిక అంశాల్లో సంయమనం అవసరం
- 4:1 మెజారిటీతో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- భిన్నాభిప్రాయం వ్యక్తంచేసిన జస్టిస్ నాగరత్న
- కేంద్రప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని వ్యాఖ్య

# సర్పంచుల ధర్నా అడ్డగింత



- కాంగ్రెస్ మద్దతుతో ధర్నాకు సర్పంచ్‌ల నిర్ణయం
- అనుమతి నిరాకరణ.. ఐనా ధర్నాచౌక్ వైపు
- రేవంత్ సహా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు,
- సర్పంచ్‌ల అరెస్టులు.. గృహ నిర్బంధాలు
- నేతల అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నాలు
- కార్మికుల వేతనాలు కాజేస్తున్న దొంగ కేసీఆర్
- సర్పంచులూ.. మంత్రులను అడ్డుకోండి: రేవంత్

సోమవారం కాంగ్రెస్ మద్దతుతో ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతి కోరినా పోలీసులు ఇవ్వకపోవడంతో.. ఎట్టిపరిస్థితుల్లోనూ ధర్నా చేపడతామని ఓ వైపు సర్పంచులు, మరోవైపు కాంగ్రెస్ నేతలు సన్నద్ధమయ్యారు. దీంతో ఇందిరాపార్కు వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచే ఆ ప్రాంతంలో పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు. పరిసర ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సర్పంచులకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డగించారు. బలవంతంగా అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీసస్టేషన్‌లకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగ కాంగ్రెస్ నేతలను, కొందరు సర్పంచులను ఆదివారం అర్ధరాత్రి నుంచే ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేశారు.

సోమవారం ఉదయం 11 గంటల సమయంలో కొందరు సర్పంచులు ఇందిరాపార్కు వద్దకు రాగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో సర్పంచులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరగడంతో కొద్దిసేపు ధర్నాచౌక్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా చేయకుండా అరెస్టు చేయడం దారుణమని సర్పంచులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు కాంగ్రెస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఉదయమే ఆయన నివాసానికి పోలీసులు.. కార్యకర్తలు రాకుండా అన్ని దారులను బారికేడ్లతో మూసేశారు. రేవంత్ అనుచరులను అరెస్టు చేశారు. కాగా, రేవంత్‌ను కలుసుకునేందుకు కాంగ్రైరస్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తన అనుచరులతో అక్కడికి

(మిగతా 2వ పేజీలో)



## దేశరాజధాని ఢిల్లీలో అమానుషం

హిట్ అండ్ రన్‌లో యువతని ఈడెచ్చుకెళ్లిన కారు

- దాదాపు 20 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లినట్లు గుర్తింపు
- సుల్తాన్ పూర్ పోలీస్ స్టేషన్ ముందు ప్రజల ఆందోళన



## మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట అడిషనల్ డిసిపి మహేందర్

సిద్ధిపేట ప్రతినిధి :(వార్త మిర్రర్) : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రోజున అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ మర్యాదపూర్వకంగా మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నీ కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పోలీస్ అధికారుల సిబ్బంది హెల్త్ ప్రొఫైల్, జిల్లాలో ఉన్న సీసీ కెమెరాలు గురించి, నూతనంగా ఏర్పాటు చేసే మహిళ సపోర్ట్ సెంటర్ , తదితర అంశాల గురించి చర్చించుకోవడం జరిగింది.

## కిడ్డి బ్యాంకులో దాచుకున్న డబ్బులతో నోట్ పుస్తకాలను కొన్న 5 వ తరగతి విద్యార్థి అసద్.

### మంత్రి సబితా రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన అసద్

### శభాష్ అసద్ .అంటూ మంత్రి సబితా రెడ్డి అభినందనలు.



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపుకు స్పందించి ఓ విద్యార్థి తాను దాచుకున్న డబ్బులతో నోట్ పుస్తకాలు కొని మంత్రికి అందించి గొప్ప మనసు చాటుకున్నారు.శంకర్ పల్లి రేవతి పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న జిలాని కుమారుడు ఎండి అసద్ కిడ్డి బ్యాంకు లో దాచుకున్న 1500 రూపాయలతో నోట్ పుస్తకాలను కొని సోమవారం నాడు శ్రీనగర్ కాలనీలోని నివాసంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి చిన్నారి విద్యార్థి అసద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం తాను ఇచ్చిన పిలుపుకు స్పందించి 5 వ తరగతి విద్యార్థి ముందుకురావటం ఎంతో గొప్ప విషయం అని,ప్రతి ఒక్కరు ప్రతి సందర్భంలో బొకేలు శాలువాలకు బదులు విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు.తనతో పాటు ఎవరిని కలిసిన నోట్ పుస్తకాలు బ్యాగులు వాటర్ బాటిళ్లు పెన్నులు పెన్సిళ్లు అంగన్ వాడి పిల్లలకు మ్యాట్లు అందించాలన్నారు.





## సంస్థాన్ గ్రామంలో మృతి చెందిన గంటిల రాములు పెరికేటి భద్రయ్య అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో మృతి చెందిన కంటిల రాములు పెరికేటి భద్రయ్య మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తన మిత్రుడు పెరికెటి మహేష్ ని ఓదార్చి మనోధైర్యం చెప్పి అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ వీరితోపాటు రాచకొండ రవీంద్ర చారి వడ్డేపల్లి రాములు పాశం కృష్ణ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## రంగనాయకుల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో గల రంగనాయకుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

# తల్లిదండ్రుల పాదపూజ

### గ్రంథాలయం మరియు సరస్వతి విగ్రహావిష్కరణ

### కీ.శే. పాపిశెట్టి శ్రీనివాసులు జ్ఞాపకార్థంగా జనహృదయనేత పాపిశెట్టి రాము

### ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమనగల్ ఎస్సై సుందరయ్య





ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సాయిరాం మెడికల్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో ఆచార్య రమేష్ గురూజీ చే తల్లిదండ్రుల పాదపూజ మరియు పాఠశాలలోని గ్రంథాలయ ప్రారంభోత్సవం మరియు సరస్వతి విగ్రహావిష్కరణ,గుర్రం భద్రయ్య కవి గీతా హృదయము పుస్తకావిష్కరణ చేయడం జరిగింది. గ్రంథాలయ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ సుందరయ్య గారు పాపిశెట్టి శ్వేత రాము,కౌసల్య కుమారస్వామి తో కలిసి రిబ్బన్ కట్ చేసి గ్రంథాలయాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల కోసం 10,000 రూపాయలను అందజేస్తున్నట్లుగా తెలియజేశారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా గర్ల్ చైల్డ్





డెవలప్మెంట్ ఆఫీసర్ జి సి జీ ఓ ఉషారాణి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రస్తుతం ఉన్న సమాజంలో తల్లిదండ్రులను గౌరవించాలని,విద్యార్థుల దశ నుంచి ఇలాంటి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల గౌరవం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ పద్మజ్యోతి ,పాపిశెట్టి శ్వేత రాము – కౌసల్య కుమారస్వామి, డి ఎల్ ఏం టి పద్మ,జ్ఞాన సరస్వతీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి ,వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బట్టు నర్సిరెడ్డి, ఖానాపూర్ జి ఎచ్ ఏం శంకర్ ,ఉపన్యా కేసరి రచయిత డాక్టర్ ఎల్లారెడ్డి ,బహు గ్రంథ రచయిత కె బాలస్వామి , కవి గుర్రం భద్రయ్య ,దాసు తిరుపతయ్య గౌడ్,అధ్యక్షులు చిత్తరంజన్ దాస్, ప్రధాన కార్యదర్శి వనం విజయ్ కుమార్,అభినవ్ రెడ్డి,కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయురాళ్లు ధనలక్ష్మి ,సరిత,పార్వతి,వసంత,శోభ,పరమేశ్వరి, సువర్ణ చంద్రకల,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది





## వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## 1.50.000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : హైదరాబాదులోని గ్రీన్ పార్క్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత మాడుగుల తలకొండపల్లి మండలాలకు సంబంధించిన 2 ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 1)శంకరకొండతాండ నందిని 1,50,000 2) తలకొండపల్లి గ్రామ వంశీ34,500 అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పత్తి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం

నాగర్ కరూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్02/1/2023 : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలకపల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ గారికి పత్తి రైతులకు కనీసం మద్దతు ధర క్వింటాల్ కి 15000 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి పత్రం అందజేశారు అనంతరం తెలకపల్లి బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ అకాల వర్షాలకారంగా నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు చేస్తూ రైతులను నష్టాల్లో ముంచుతున్నారని ధ్వజమెత్తారు,వెంటనే రైతుకులకు గిట్టుబాటు ధర కల్పించి క్వింటాల్ కి 15 000 వేల రూపాయలు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు సుల్తాన్, మండల కోశాధికారి బాలనాగయ్య, తెలకపల్లి టౌన్ అధ్యక్షులు రాజేష్, టౌన్ ఉపాధ్యక్షులు సందీప్, మహేష్, సురేష్,సీనియర్ బిఎస్పి నాయకులు శేఖరయ్య, ఫారుక్ నాగేంద్రబాబు,శివ,రాము తదితరులు పాల్గొన్నారు.



## లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా న్యాయవాది ఆకుల శ్రీనివాస్

యాదాద్రి వార్తా మిర్రర్ : లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ నియామక పత్రాన్ని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ నాగుల శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాపర్తి వెంకటేష్ గౌడ్ కె.వి రామారావు కులకర్ణి జగన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు



## నిరుపేద యువతికి ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు మండలం నంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల భిక్షపతి కూతరు భవాని అనే నిరుపేద యువతి పై చదువులకోసం ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య.గతంలో ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం చేసిన బీర్ల అయిలయ్య ఇప్పుడు యంబిఏ ఉన్నత చదువులకు గాను యూకె వెళ్లనుంది ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆమెకు 40వేల చెక్కును అందజేసారు.ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు బీర్ల అయిలయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.



## చండూరులో వెంకటేశ్వర స్వామి మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ప్రత్యేక పూజలు

నల్లగొండ వార్త మిర్రర్ : ఈరోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు వెంకటేశ్వర్ల స్వామి ఆలయంలో స్వామివార్లకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న , కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు పులిపాటి ప్రసన్న మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## మధు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : గంధ మల్ల గ్రామంలో వేముల మధు అకాల మరణం చెందడంతో మధు పార్థ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల బిజెపి అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ఆకుల సైదులు కట్కూరి రాజు గౌడ్ భీమారం కనకయ్య నరసింహ సూరిశెట్టి శ్రీనివాస్ కొత్తపల్లి బాల నరసింహ పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అందెల శ్రీరాములు





రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల జెన్నాయిగూడ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్యాబ్ సిటిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరాలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తుక్కుగూడ సహా మహేశ్వరం బీజేపీ నేతలతో కలిసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందూధర్మం కాపాడుకునేందుకు బీజేపీ నాయకత్వం సిద్ధంగా ఉందని అన్నారు ప్రభుత్వ హాస్టళ్లలో చిన్నారులు తినే తిండి కట్టుకునే బట్టలలో అవినీతికి టీఆర్ఎస్ నేతలు మంత్రి సబితమ్మ అనుచరులకు పాత్ర ఉందని ఆరోపించారు. ఆమె శాఖలో పారదర్శకత ఎక్కడా లేదన్నారు. భూకబ్జాకోరులు అవినీతిపరులు రాజ్యం ఏలుతున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలన పోయి శ్రీ రామ రాజ్యం రావాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ బీజేవైఎం అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తీగల కృష్ణారెడ్డి

శ్రీనగర్ ఫ్యాబ్ సిటీ తుక్కుగూడ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మహేశ్వరం నియజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి

పెబ్బేరు. జనవరి. 2. (వార్త మిర్రర్) పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి .టెంపుల్లు. ప్రధాన కార్యదర్శి .వడ్డే ఈశ్వర్ .ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ధనుర్మాసంలో అత్యంత ప్రాముఖ్యత గల వైకుంఠ ఏకాదశి సోమవారం తెల్లవారుజామున ఉత్తర ద్వారము మహా విష్ణుమూర్తిని దర్శించుకుని భక్తులు.మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అంగరంగ వైభవంగా భక్తులు పాల్గొని నిర్వహించారు. అనంతరం.తీర్థ. ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో. కిష్టారెడ్డిపేటలో .వైకుంఠ ఏకాదశిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ.చైర్మన్ గౌని బుచ్చారెడ్డి. ఇటిక్యాల సింగిల్ విండో. చైర్మన్ రంగారెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి . అయ్యప్ప టెంపుల్. కమిటీ సభ్యులు . శ్రీనివాస్ గౌడ్. మధు ప్రదీప్ కుమార్ గౌడ్. మిర్చి వెంకటేష్. .పరశురాముడు. మురళి. శేఖర్. అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు



## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్పొరేటర్ పన్నాల ప్రత్యేక పూజలు

నాచారం,వార్త మిర్రర్,జనవరి2:వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కరుణ కటాక్షలతో పుర ప్రజలు సుఖసంతులతో, ఆయురారోగ్యాలతో కాపాడాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవాలయ పూజారులు వేద ఆశీర్వచనం,తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని స్వామివారి దర్శనార్థ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసిన అవకాశం ఉన్నందున ఏలాంటి కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మల్లాపూర్ రెడ్డి సంఘము క్యాలెండర్ ను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.



## 1.50.000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత

### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.. అమంగల్ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల తలకొండపల్లి మండలాలకు సంబంధించిన 2 ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 1)శంకరకొండతాండ నందిని 1,50,000 2) తలకొండపల్లి గ్రామ వంశీ34,500 అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అమంగల్ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పి అర్జున్ రావు. పలు మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఆలేరు ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా ఎం. డి. కుర్షిద్ పాషా ఏకగ్రీవంగా ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా ఎండి కుర్షిద్ పాషా ను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం ఈ సమావేశంలో ఆలేరు ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ ఉపేంద్ర చారిని, గౌరవ అధ్యక్షులుగా తోట మల్లయ్య, తిరునగరి శ్రీనివాస్, ఎర్ర జాన్సన్, జూకంటి అనిల్ ను ఎన్నుకోగా, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా దాసి శంకర్, పి.మాధవరెడ్డి, దూడల సాగర్, కుళ్ళ సిద్ధులు, బోడ నరేష్ ఎర్రోజు రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆరె.భాను ప్రసాద్ కొరుటూరి ఉపేందర్, సహాయ కార్యదర్శిలుగా సిరిగిరి స్వామి, సీసా సాయిరాం, సామల సిద్ధులు, కోశాధికారి గుండు మహేందర్, కార్యవర్గ సభ్యులుగా యేలగల కుమార స్వామి, బైరి విశ్వనాథం, ఎం. రవికుమార్, బి.శ్రీకాంత్, ఆరే.సాయి, మంచాన మల్లేశం, గౌరవ సలహాదారుగా మొరిగాడి మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా పోతుగంటి సంపత్ కుమార్, చింతకింది వెంకటేశ్వర్లు, చింతకింది కృష్ణ, గంగాధరి శ్రవణ్ కుమార్, ఎండి జహంగీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మేయర్ చిగురింత పారిజాత నర్సింహ రెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అక్రమ హౌస్ అరెస్టును ఖండించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు.



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 02 : రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల, సర్పంచ్ ల యొక్క నిధులు మళ్లింపు పై టీపీసీసీ పిలుపుమేరకు హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి వెళుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు ఖండించారు, ప్రశ్నించే గొంతుకైనా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారికి మద్దతు తెలపడం జరిగింది. అరెస్టులతో గృహనిర్బంధాలతో కాంగ్రెస్ పార్టీ యొక్క పోరాటాలను ఆపలేరని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అన్నారు ,సీఎం కేసీఆర్ పాలన నైజాం పరిపాలన మించిపోయిందని అన్నారు, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆనాడు స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్నికల నిర్వహణతో పాటు, నిధులు సమకూర్చడం కూడా ప్రధానమని భావించి 73 ,74 రాజ్యాంగ సవరణ చేశారు కానీ ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల యొక్క నిధులను దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని తక్షణమే సర్పంచుల యొక్క నిధులను గ్రామపంచాయతీలకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితులలో గ్రామ పంచాయతీల సమస్యల సాధనకు సర్పంచ్ ల యొక్క హక్కుల సాధనకు టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన ఆధ్వర్యంలో ఈరోజు ఇంద్ర పార్క్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమానికి వెళుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని అక్రమంగా గృహ నీర్భందని చేయడాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారికి మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎద్దండి మోహన్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నాయకులు మారు శ్రీనివాస్ రెడ్డి ,రెహమాన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామ గ్రామపంచాయతీ లోని గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల కిందట వంగూరి యాదమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 5000 వెల రూపాయలు ఆర్థిక సాయం అంద చేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్ , టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ చుక్కాపూర్ రైతు కమిటీ అధ్యక్షుడులు గుమకొండ మల్ రెడ్డి , టిఆర్ఎస్ నాయకులు జంగి రెడ్డి, దాసరథం, యాదయ, రఘు, చెన్నయ్య, మల్లేష్, కృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి- షాది ముబారక్ చెక్కుల పంపిణీ




### ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 2: యాచారం మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు 52,06,032/- రూపాయల విలువ చేసిన కళ్యాణలక్ష్మీ - షాదిముబారక్ చెక్కులను మరియు 19మంది లబ్ధిదారులకు 6,64,000/- రూపాయల విలువ చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరు చేయించి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సోమవారం అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిలువెత్తు ధైర్యం మన నాయకుడు, సీఎం కేసీఆర్ అని, ఇప్పటివరకు మండలంలోని 1,674 మంది 16,75,94,184/- రూపాయలు కల్యాణ లక్ష్మీ - షాదీ ముబారక్ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకన్య, జడ్పిటిసి జంగమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, తహశీల్దార్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



పరకాల : వార్త మిర్రర్ : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రభుత్వం నిరంకుశ వైఖరితో కొంతమంది పోలీసులను వాడుకుంటూ ఏ కారణం లేకుండా గత మూడు రోజులుగా దశలవారీగా అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తోంది. నేడు తిరిగి మళ్ళీ ప్రివెంటివ్ అరెస్ట్ అయిన హనుమకొండ ఎస్ సి విభాగం అధ్యక్షులు మరియు పార్లమెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు పని లేనట్టు పెండింగ్ కేసులే లేనట్టు, మొత్తం పోలీసు వ్యవస్థనే తప్పుడు ద్రోవలో నడిపిస్తున్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ పోరాడే విపక్షమైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎందుకు ఈ విధంగా ఇబ్బంది పెడుతోంది అని వాపోయారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ విధంగా అకారణంగా ఎన్నిసార్లు అరెస్టు చేసిన ప్రజా సమస్యలపై పోరాడటానికి వెనుతిరగబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను సక్రమంగా నడపగలరని ఈ విధంగా అకారణ అరెస్టులతో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దని కోరారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు బొంతసారంగం తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజకు హాజరైన టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి



వార్త మిర్రర్ , ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 2: ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజకు హాజరైన టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. సోమవారం జరిగిన మహా పడిపూజ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మిత్రులతో పాదయాత్ర ప్రారంభంపై చర్చించారు. మరో రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని అన్నారు. ఈ నెల 22న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పాదయాత్రకు శ్రీ కారం చుట్టనున్న మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పార్టీ పెద్దల ఆశీస్సులతో పాదయాత్రకు శ్రీకారం. పాదయాత్ర పేరు ప్రగతి నివేదిక యాత్ర, లేదా పల్లె పల్లెకు ప్రశాంత్ అన్న అనే పాదయాత్ర పేర్లు పరిశీలనలో ఉన్నాయన్నారు. యాచారం మండలం నందివనపర్తి నుండి పాదయాత్ర మొదలుపెట్టి అబ్దుల్లాపూర్ మెట్ ,బాటసింగారంగ్రామంలో పాదయాత్ర ముగింపు సుమారుగా 65నుండి 75రోజుల పాటు పాదయాత్ర చేసే అవకాశం ఉందని, ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు భరోసా ఇచ్చి వారికి అండగా ఉంటానని అన్నారు. పాదయాత్రకు గల కారణాలు ఏమిటని పత్రికా సమావేశంలో అడగగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి తెలియజెస్తానని, భవిష్యత్తు లో ఏ విధమైన అభివృద్ధి చేస్తామో వివరిస్తామన్నారు. గ్రామాల్లో ముఖ్యమైనా సమస్యల తెలుకొని గౌరవ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మునుగోడు.వార్త మిర్రర్ : ప్రజా సమస్యలపై హైదరాబాదులో ధర్నాకు వెళ్లకుండా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ప్రభుత్వం పోలీసులు గృహనిర్బంధం చేయడానికి నిరసిస్తూ మునుగోడు అంబేద్కర్ చౌరస్తా వద్ద టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి యువసేన మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ సురిగి నరసింహ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రశ్నించే గొంతుకలను అన్చివేతకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి ప్రజా సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు నాయకులు నిమ్మల స్వామి ముచ్చపోతుల నరసింహ ఆరేళ్ల సైదులు నక్క వెంకన్న సింగం స్వామి ఈరడి సత్యనారాయణ దాటి వెంకటేశ్వర్లు గోవర్ధన్ మాసరాజు జనగాం రాము బోయ పెళ్లి శీను యాసరంగి దినేష్ మేకపాటి ప్రతీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రంలో గ్రామ పంచాయితీల సమస్యల పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ( టి పి సి సి )అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు సర్పంచ్లకు రావాల్సిన నిధులు, వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త ధర్నా కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో సోమవారము కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీని నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించడంతో పట్టణ పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య స్వల్ప ఉదిత్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి తరలివచ్చి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు తక్షణమే నిధులు కేటాయించి, గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించాలని డిసిసి అధ్యక్షులు కే శంకర్ నాయక్, మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీలో లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, టీపిసిసి డెలిగేట్ చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పొదిలి శ్రీనివాసు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పేద ఇండ్ల నిర్మాణానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

తలకొండపల్లివార్త మిర్రర్ జనవరి 3 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన బంగారుగడ్డ అలివేలు శివయ్య 2) వెంకటమ్మ ఇంటి నిర్మాణం కోసం తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణ సామాగ్రి సమకూరుస్తాను అని చెప్పడం జరిగింది నిరుపేద కుటుంబనికి చెందిన ఇరువురు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతియ్య గ్రామ మాజీ సర్పంచ్ మైసయ్య సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య నాయకులు రేణు రెడ్డి డేవిడ్ బంగారుగడ్డ రాజశేఖర్ యువ నాయకుడు కోర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ మరియు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ. స్వాముల పూజ కార్యక్రమము కోసం 10,000 రూపాయిలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. వస్పుల సాయిలు, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు పూసల బాస్కర్, రవి, ప్రసాద్, శ్రావణ్, రంజిత్, మహేష్, రాము, నరేందర్ పార్టీ ముఖ్య నాయకులు , సీనియర్ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తధితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గోడు వినే వారే లేరా..!

## డబ్బు లేని ఉద్యమ నాయకులకు పదవులు దూరమైన !





యాదాద్రి వార్త మిర్రర్ : ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమమే ఊపిరిగా కెసిఆర్ నాయకత్వంలో 2001 నుంచి సొంత వ్యాపారాలను పక్కనపెట్టి కుటుంబాలని వదిలి ప్రత్యేక రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమంలో పాల్గొని ఎన్నో మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఎన్నో పోలీస్ కేసులని ఎదుర్కొని ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఎన్నో బంధులు ధర్నాలు రాస్తారోకోలతో రోడ్లపైనే గడిపిన ఉద్యమ నాయకులకు మిగిలింది ఏమిటి..! చిన్న పదవి కూడా దక్కక ఇంకా టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ ఏర్పడ్డ అవకాశాలు వస్తాయని ఎదురుచూస్తున్న ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమం కోసం ప్రతినిత్యం పోరాడి తెలంగాణ సాధించుకున్న ఆనందమే తప్ప. ఏ అవకాశాలు దక్కలేదు ఉద్యమకారులను టిఆర్ఎస్ పార్టీ గుర్తించకపోవడం బాధాకరం టిఆర్ఎస్ పార్టీలో గుర్తించని ఉద్యమకారులకు నేటి బిఆర్ఎస్ లోనైనా అవకాశాలు దొరుకుతాయని ఆశిస్తున్నారు అని ఉద్యమకారులు మంకాల సుధాకర్ తెలియజేశారు . తెలంగాణ ఏర్పడ్డ తర్వాత డబ్బు ఉన్నవారికి పదవి లభిస్తుంది డబ్బు లేని ఉద్యమ నాయకులకు చిన్న పదవి కూడా లభించకపోవడం బాధాకరమని అన్నారు మార్కెట్ కమిటీ చైర్మన్లు గాని ఎండోమెంట్ చైర్మన్లు గాని కార్పొరేషన్ చైర్మన్లు గాని మున్సిపల్ కౌన్సిలర్లు కూడా కనీసం డైరెక్టర్లగా కూడా అవకాశాలు దొరకకపోవడం బాధాకరమని అంటున్నారు ఉద్యమకారులు మా వద్ద డబ్బు లేకపోవడమే ప్రధాన కారణమా సీఎం కేసీఆర్ కేటీఆర్ ఇకనైనా బిఆర్ఎస్ లో ఉద్యమకారులకు మంచి అవకాశాలు కల్పించాలని వేచి చూస్తున్నామని అన్నారు తెలంగాణ ఉద్యమ నాయకులు మంకాల సుధాకర్



## ఎలిగపల్లి ఐలమ్మ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేసిన క్యామ మల్లేష్

వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 2: ఇటీవల ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో ఎలిగపల్లి ఐలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్. ఉప్పరిగూడ గ్రామం వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె భర్త మల్లేష్ కు 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నియోజకవర్గం లో ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా నేనున్నానంటూ వారిని పరామర్శించి తోచిన సహాయం చేస్తున్నారని పలువురు ప్రజలు క్యామ మల్లేష్ ను ఆయన ఆయన చేసే సేవలను కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో మడుపు వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి రోజున మూడు కోట్ల దేవతల అనుగ్రహం భక్తులపై ఉంటుంది

### ఉత్తర ద్వార దర్శనంతో స్వామి నేరుగా మీ కోరికలు వింటాడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం గూడూరు గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంత్రి మాట్లాడుతూ ఈ పర్వదిన సందర్భంగా మూడు కోట్ల దేవతలు అనుగ్రహం స్వామి వారు ఈరోజు భక్తజనుల కోరికలు సమస్యలు నేరుగా వింటాడని నానుడి మంత్రి స్వామివారి సన్నిధిలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని నిరుపేదల పాలాట ఆరాధ్య దైవంగా మారిన ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వేడుకున్నారు.



## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

చిట్యాల వార్తా మిర్రర్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీ లపై అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ పీసీసీ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం లో పాల్గొనకుండా ముందస్తుగా చిట్యాలలో కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయటం జరిగింది అరెస్ట్ అయినానాయకులు పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,జడల చిన మల్లయ్య,కందాటి రమేష్ రెడ్డి శ్రీశైలం, బోడ శ్రీనివాస్, ఎడ్ల మహాలింగం యాదవ్(ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్), గంగపురం లింగస్వామి, జనపాల నరేష్, జంపాల వెంకన్న, కర్రే శంకర్, రుద్రవరం కృష్ణ తదితరులు ఉన్నారు



## ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఏరియా ఆసుపత్రిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డబ్బికార్ మల్లేష్ కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ శ్రీనివాస్ సమరధ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ తగ్గ వేతన ఇవ్వకపోవడంతో కార్మికుల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఏఎన్ఎం లను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాలుగా వర్కర్లకు యూనిఫామ్ ఇవ్వడం లేదని సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ వెంటనే అందించాలని కోరారు. సిఐటియు పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ కెవిపిఎస్ జిల్లా నాయకులు రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య, సీఐటీయూ నాయకులు పాపి రెడ్డి, ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్లు భూ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాకుతో మృతి చెందిన యువకుని కుటుంబానికి అండగా ఉంటా: తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ జనవరి 3 : కల్వకుర్తి నియోజకవర్గ తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామంలో కరెంటు షాక్ తో మృతి చెందిన యోగి అనిల్ మరణించడం జరిగింది విషయం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మ్యక శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఉప్పల చరిత్రబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గ్రామానికి చేరుకొని అనిల్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఆలాగే తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5.000.రూపాయలు ఆర్థిక సాయం చేశారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య మాజీ సర్పంచ్ మైసయ్య తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య, నాయకులు డేవిడ్ చంద్రశేఖర్ రెడ్డి పాపి రెడ్డి రేణు రెడ్డి, మహేష్, చంద్ర శేఖర్, నర్సింహ్మా, చెన్నయ్య, నవనీత్, కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఐద్వా 13వ జాతీయ మహాసభలకు హజరుకానున్న జిట్ట సరోజ



చిట్యాల వార్తా మిర్రర్: కేరళ రాష్ట్రం లోని తిరువనంతపురం పట్టణంలో జనవరి 6 నుండి 9వ తేదీ వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా )జాతీయ మహాసభలకు ఎంపికైనట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. చిట్యాల లో సోమవారం నాడు ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 13 వ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లా నుండి నలుగురు ప్రతినిధులు ఎంపిక కాగా, వారిలో సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి లు పోలెబోయ్న వరలక్ష్మి, పాలడుగు ప్రభావతిలతో పాటు జిట్ట సరోజ, భూతం అరుణ లు హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలకు మహిళా సంఘం జాతీయ నాయకురాలు,మాజీ యం. పి .బృందాకరత్ హాజరై ప్రారంభ ఉపన్యాసం చేయడమే కాకుండా దేశ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ మహాసభలకు తనను ఎంపిక చేసిన ఐద్వా రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ



తలకొండపల్లి వార్త మిర్రర్ జనవరి 3 : తలకొండపల్లి మండలం బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు పత్తికి కనీస మద్దతు ధర 15000 ఇవ్వలని బీఎస్పీ డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమిది వెంకటయ్య గారు అసెంబ్లీ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండగల్ల చందు బివిఎఫ్ అసెంబ్లీ అధ్యక్షులు గోరటి శ్రీశైలం పాల్గొని మాట్లాడడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని పథకాల పేరుతో రైతులను మోసం చేస్తూ రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని కరెంట్ కుడా 24 గంటలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం 24 గంటలు అనీ మోసం చేస్తూ కేవలం 6 గంటల మాత్రమే ఇస్తున్నారు ఇలాంటి రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికలలో రైతులు ఈ ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తారని రాబోయే బహుజన రాజ్యంలో రైతులను అన్ని విధాలుగా బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది లిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పబ్బతి శ్రీశైలం ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్ ప్రధాన కార్యదర్శి కొప్పు మల్లేష్ కోశాధికారి బైరపక రవి కార్యదర్శి దప్పు మహేష్ బి వి ఎఫ్ మండల కన్వీనర్ మస్కా రాజు సోషల్ మీడియా ఇంఛార్జి కాకి బాలకృష్ణ రైతులు మల్లయ్య జంగయ్య నర్సింహ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : హైదరాబాద్ ప్రగతి భవన్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం 2023 నూతన సంవత్సర కానుకలుగా 1)ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని 2) ఎస్ డి ఎఫ్ ద్వారా 100 కోట్లు నియోజవర్గానికి కేటాయించాలని 3)నియోజకవర్గానికి 6 వేల డబల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించాలని 4) కడ్తాల్ గేటు నుండి వయ చల్లంపల్లి,పడకల్ గేటు వరకు(డబల్ రోడ్డు)20 కోట్లు కేటాయించాలని 5) కే ఎల్ ఐ & డి82 రైతుల పరిహారం 27 కోట్లు కావాలని 6)సమగ్ర గిరిజన అభివృద్ధికి 250 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే కోరనైనది ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగినది ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియచేశారు

# సబితా ఇంద్రారెడ్డి పిలుపునకు స్పందించిన యువ ఐఏఎస్ ప్రతిక్ జైన్

### అంగన్ వాడి పిల్లలకు మ్యాట్లు అందించి మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన అధికారి

### అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ కి అభినందనలు తెల్పిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు శాలువల స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందించాలని మంత్రి సబితా రెడ్డి ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలు వారందరికీ ధన్యవాదాలు తెల్పిన మంత్రి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ యువ ఐఏఎస్ అధికారి ప్రతిక్ జైన్ ముందుకు వచ్చి అంగన్ వాడి పిల్లలకు మ్యాట్లు అందించాలని నిర్ణయించుకొని సోమవారం నాడు మంత్రికి శుభాకాంక్షలు తెల్పుతూ వాటిని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మ్యాట్లను అంగన్ వాడి పిల్లలకు పంపిచనున్నట్లు తెలిపారు. యువ ఐఏఎస్ అధికారి ప్రతిక్ జైన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాప్రతినిధులు అధికారులు కూడా అన్ని సందర్భాల్లో వృధా ఖర్చుల స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే పనులు చేపట్టాల న్నారు. ఈ సందర్భంగా యువ అధికారిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిక్ జైన్ కూడా మంత్రి తీసుకున్న నిర్ణయాన్నీ స్వాగతించారు. ఈ నిర్ణయం ఎంతో మంది విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు



## వైకుంఠ వెంకటేశ్వరరావు స్వామిని దర్శించుకున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ వై చైర్మన్ తోటగిరి యాదవ్

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 :హైదరాబాద్లోని వైకుంఠ ఏకాదశి సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, వారి కుటుంబంతో కలిసి ఆ శ్రీ వైకుంఠ వెంకటేశ్వరుడుని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు, ప్రజలు యువకులు చల్లగా, ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని శ్రీ వైకుంఠ వెంకటేశ్వరుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నగేష్, శ్రావణ్ తధితరులు పల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ 2023లి సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### నూతన సంవత్సర కేకూను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు నూతన సంవత్సర కేక్ కట్ చేసి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేసే సేవలు చాలా గర్వించదగ్గ విషయమని వారు ఎప్పుడూ క్రీడాకారులకు కళాకారులకు తోడుగా ఉంటున్నారని తాను ఎప్పుడు క్రీడాకారులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా వారు అన్నారు.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నరసింహ, డి.ఎస్.పి నాగేశ్వరరావు, టౌన్ సిఐ శ్రీనివాస్, అధ్యక్షుడు ఎన్.వి.టి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ ,దేవేందర్ నాయక్ , హెచ్ శ్రీనివాస్ గౌడ్ చంద్రయ్య, పంతుల నాయక్, రాపోలు నిరంజన్, జయరాములు, భాస్కర్ ,భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్,ఎస్ టి ఓ ప్రసన్న, నాగేశ్వరరావు ,రంగా, క్రాంతి రమేష్ వాసు పొంగూరు వెంకటేశ్వర్లు ఆంజనేయులు జానీ బాబా కిషన్ లాల్ రామ్ సింగ్ సాయి లక్ష్మణ్ శ్రీనివాస్ ఆర్య జయలక్ష్మి కవిత లావణ్య త్రివేణి ప్రసన్న వెంకట్ సన్నీ సికిందర్ ప్రేమ్ పౌల్రాజ్ శేఖర్ చైతన్య ఏడుకొండలు రాము గోపాల్ నాగరాజు చందర్ వీటి పాండు నాయక్ తస్లీమ్ లెనిన్ సురేష్ శివ నర్సింగ్ సలీం జగన్ వెంకట్ క్రీడాకారులు కళాకారులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...



## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

చిట్యాల వార్త మిర్రర్: నల్గొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామం లోని శ్రీ ఆండాలు శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి దేవాలయం లోని మూలమూర్తులను ఉత్సవమూర్తులను పంచామృతములతో అభిషేకించి పూలమాలలతో వైభవంగా అలంకరించారు 42వ మార్గలి ధనుర్మాసం సందర్భంగా 18వ రోజైన ముక్కోటి ఏకాదశి ఉత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరంగం పాండురంగ ఆచార్యులు సహస్రనామార్చనలు నిర్వహించారు తెల్లవారుజాము నుండి భక్తులు ముఖ్యంగా మహిళలు మంగళ హారతులతో దేవాలయమునకు విచ్చేసి పెరుమాండ్ల ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు భక్తులు తిరుప్పావై ద్రావిడ ప్రబంధ పారాయణం చేసినారు వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ పాపని జనార్ధన్ భక్తులకు తెలియజేశారు భగవన్నామ సంకీర్తనలతో పెరుమాండ్లను హనుమంత వాహనంపై వేంచేసి ఆలయ ప్రదక్షిణతో ప్రత్యేక మండపము పై వేంచేసి పూజలు నిర్వహించారు కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు శ్రీముషం రామస్వామి గుర్రం బిక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి లక్ష్మయ్య సంయుక్త కార్యదర్శి కేబుల్ టీవీ శ్రీనివాస్ కోశాధిపతి ఆనందం కృష్ణయ్య చెరుపెల్లి గోవర్ధన్ మిరియాల వేణు వెంకన్న సత్యనారాయణ గారెలు తదితరులు పాల్గొన్నారు

# మీ అరెస్టులు మా ధర్నాని ఆపవచ్చు కానీ మా ఉద్యమాన్ని ఆపలేరు

### బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ ల హక్కుల సాధన కోసం టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కు మద్దతుగా రాష్ట్రంలో స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసింది.గ్రామ పంచాయతీలకు ప్రతి నెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు, జీత భత్యాలకు అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన 250 కోట్ల రూపాయలు 7 నెలలుగా నిలిపివేయడంతో గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఈ పరిస్థితులలో గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ ల హక్కుల సాధన కోసం టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది దానికి మద్దతుగా మేము రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్తున్న క్రమంలో రేవంత్ రెడ్డి ఇంటి ముందు చిలుక మధుసూదన్ రెడ్డి మెరుగు రమేష్ రెడ్డి సామ రామ్మోహన్ రెడ్డి శశాంత్ జై సాయి చిన్న కాంగ్రెస్ కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.




## చింతలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహా అష్కరణకు లక్ష రూపాయలు అందజేత సర్పంచ్ మంజుల యాదయ్య

అమన్ గల్ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 3 : ఆమనగల్ మండలం చింతలపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ అవిష్కరణకి లక్ష రూపాయలు అందజేసిన గ్రామ సర్పంచ్ మంజుల యాదయ్య అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి ఇంతటి అవకాశం రావడం నా యొక్క అదృష్టమని సర్పంచ్ సంతోషం వ్యక్తం చేస్తూ లక్ష రూపాయలు అంబేద్కర్ యువజన సంఘం పెద్దలకు డబ్బులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రామ్ రెడ్డి యాదయ్య యాదయ్య అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కొప్పు అశోక్ కార్యదర్శి జగ్గయ్య కోశాధికారి శ్రీనయ్యా సంస్కృతిక కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు

# బీసీలకు నేటికీ అమలుకాని సంపూర్ణ స్వాతంత్రం

### త్వరలోనే ఓరుగల్లులో బీసీల భారీ బహిరంగ సభ .- దాసు సురేశ్ - కన్వీనర్ , బీసీ రాజ్యాధికార సమితి



హనుమకొండ వార్త మిర్రర్ : బీసీ రాజ్యాధికార సాధన సమితి అధ్యయన , పరిశోధన ,నాయకత్వ శిక్షణ కేంద్రం సోమవారం హనుమకొండ జిల్లా లోని ఎర్రగట్టుగుట్ట వద్ద ప్రముఖ బీసీ నాయకుల సమక్షంలో ఘనంగా ప్రారంభించబడింది..స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా బీసీలకు ఈ దేశంలో సమాన నిష్పత్తిలో అవకాశాలు అందక , అన్ని రంగాల్లో సమానత్వం నేటికీ సాధ్యంకాక అణగదొక్క బడుతున్నారని పలువురు ప్రముఖ బీసీ నాయ కులు అభిప్రాయపడ్డారు.. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశంలో బీసీలే పెద్ద ఎత్తున నష్టపో యారని దాసు సురేశ్ పేర్కొన్నారు..బీసీ లకు జరిగిన నష్టాన్ని పూడ్చుడానికి బీసీల సాం స్కృతిక చరిత్ర అధ్యయన ,పరిశోధన రాజకీయ శిక్షణను నిరంతరం కొనసాగించడానికి బీసీ శక్తి కేంద్రాన్ని ఓరుగల్లులో ఏర్పాటు చేశామన్నారు.. బలమైన క్యాడర్ ను నిర్మించుకుని తద్వా రా రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు గట్టిపోటీని ఇచ్చే విధంగా, బీసీ ఓట్లపై అన్ని రాజకీయ పార్టీలకు అనివార్యతను ఏర్పాటు చేసే విధంగా తమ కార్యాచరణను రూపొందించనున్నామన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఒక బీసీ మంత్రిని భర్తరఫ్ చేసినా ఇప్పటి వరకు ఆ ఖాళీని మరో బీసీ తో పూరించక పోవడం , గ్రామ పంచాయతీ , లోకల్ బాడీ ఎన్నికలలో బీసీ రేజర్వేషన్లను 34 శాతం నుండి 21 శాతానికి కుదింపు, బీసీ కార్పొరేషన్ , ఫెడరేషన్ లలో బీసీ ల నాయకత్వాన్ని గడచిన ఎనిమిదేళ్లుగా నిర్వీర్యం చేయడాన్ని బీసీలుతీవ్రంగా పరిగణించాలని కన్వీనర్ దాసు సురేశ్ పేర్కొన్నారు..రానున్న అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలలో బీసీ ఎజెండానే కేంద్రకంగా వ్యూహరచన కమిటీ , కార్యసాధక కమిటీల ఏర్పాటు చేశామన్నారు.. నారగోని మాట్లాడుతూ బీసీ నాయకత్వాన్ని ఉత్పత్తి చేసే పరిశోధన కేంద్రాన్ని ఓరుగల్లు వేదికగా ఏర్పాటు చేయడం తమ వ్యూహరచనలో భాగమన్నారు.. త్వరలోనే పదివేల మంది బీసీ లతో ప్రాథమికంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.. ప్రొఫెసర్ మురళి మనోహర్ మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార లక్ష్య సాధనలో భాగంగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యూహాలను చేపట్టనున్నామన్నారు.. నిరంతర అధ్యయనం,విభిన్న పద్దతులలో బీసీ ల ఏకీకరణ , ఓటు బ్యాంకు స్థిరీకరణ చేసి రాజకీయ పార్టీలకు బీసీ ఓట్లపై అనివార్యత ఏర్పాటుతో బాటు ప్రత్యామ్నాయ రాజకీయాలను బలోపేతం చేయనున్నామన్నారు.. అందులో భాగంగా బీసీల చరిత్ర ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలపై హాజరైన బీసీ నాయకులకు అవగాహన కల్పించారు.. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ గడిచిన ఎనిమిది ఏళ్లలో బీసీలకు రాష్ట్రంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు వీజీఆర్ నారగోని , ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ,దొంత ఆనందం ,ప్రొఫెసర్ మురళి మనోహర్, డాక్టర్ పరికిపండ్ల అశోక్ , డాక్టర్ కూరపాటి రమేష్ , సాయిని నరేందర్, మేరుగు బాబు యాదవ్ , ఓబీసీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓంకార్ ,చాపర్తి కుమార్ గాడ్గే, చందా మల్లయ్య , డాక్టర్ మధు చందర్ ,తలకొక్కుల శ్రీశైలం ,మానవ హక్కుల నాయకురాళ్లు కవిత ,ఈసంపల్లి బేబీ తదితరులు పాల్గొన్నారు..

# మిర్యాలగూడ మండలంలో యువకుడి దారుణ హత్య

### ఒకరు సాగర్ కాలువలో యువకుడు గల్లంతు



మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ మండలంలో ఆదివారం దారుణ సంఘటనలు చోటుచేసుకున్నాయి. మిర్యాలగూడ రూరల్ సత్యనారాయణ తెలియజేసిన వివరాల ప్రకారం మండలంలోని తడకమళ్ళ గ్రామంలో అదే గ్రామానికి చెందిన జంగాల సుధాకర్ తన స్నేహితులైన ఎర్ర నాగరాజు, ఎర్రబాను లతో సెంటర్లో మాట్లాడుకుంటున్నారు. అటుగా వచ్చిన తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చిటికెల మల్సూర్ సుధాకర్ ను హ్యాపీ న్యూ ఇయర్ రా లంజాకు- అని దూషించడం తో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి సమీపంలో మిషన్ భగీరథ పైపుకు అమర్చిన ఇనుప పైపు తీసుకొచ్చి సుధాకర్ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే పడిపోవడంతో స్నేహితులు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికి మృతిచెందినట్టుగా నిర్ధారించారు. మృతుడి తల్లి జంగాల నరసమ్మ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తావని అన్నారు. వేములపల్లి మండలంలోని రావుల పెంట గ్రామ శివారులో నల్గొండ పట్టణానికి చెందిన లక్ష్మణ్ ప్రమాదవశాత్తు కాలువలో జారి పడి గల్లంతయ్యాడు. ఆటో కిరాయి ఉండటంతో ఆటోలో రావులపంట చేరుకొని తిరిగి మిర్యాలగూడ వెళ్లే వెళ్లే క్రమంలో ఈ సంఘటన జరిగింది. స్థానిక యువకులు కాపాడడానికి ప్రయత్నించిన కాల్వ ప్రవాహానికి గల్లంతు అయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును సాగిస్తున్నారు.

## ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఇంటి స్థలం పట్టాలి ఇవ్వాలి

దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : ప్రభుత్వం భూమిలో ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ దేవరకొండ ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా గ్రామంలో గతంలో 2006లో మా సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2006లో భూ పోరాటాలు ఇళ్లస్థల సమస్యపై ఈ గ్రామంలో గుడిసెలేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేసి 42 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు సాధించడం జరిగింది. ఇది మా పోరాట ఫలితమే ఇంకా 71 మందికి ఇదే సర్వేనెంబర్ అనగా 123 లో నిర్మాణం చేసుకున్న ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వని పరిస్థితి ప్రభుత్వం స్పందించి నిర్మాణం చేసుకుంటున్నా నివాసముంటున్న వారికి 71 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు నిమ్మల పద్మ ఇళ్ల స్థలాల లబ్ధిదారులు నరసింహ లక్ష్మయ్య పరశురాం బిచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు...





## కబడ్డీ పోటీల కరపత్రం ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో వివేకానంద 160 జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వివేకానంద విగ్రహం దగ్గర పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలు జనవరి 10 నుండి 12 వరకు జరుగుతాయని తెలిపారు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు అలాగే మొదటి బహుమతి 30,000 రెండవ బహుమతి 25000 మూడవ బహుమతి పదివేలు అలాగే షీల్డ్ ఉంటుందని అన్నారు.ఈ ఆటలకు ఆర్గనైజింగా పాశం రాములు (9848741889), బాకారం నాగరాజు (9908711325),శ్రీ సాయి మెడికల్ జనరల్ స్టోర్ (9949582816) నెంబర్లను సంప్రదించవలసినదిగా వారు కోరారు,ఈ కార్యక్రమంలో సూరపల్లి శివాజీ,సురపల్లి జోహార్, బల్లెం రామస్వామి, నర్సింగ్ రావు,ఎండి షరీఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వజీర్ ప్రకాష్ గౌడ్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్ దంపతులు ఫణిగిరి కాలనీ నందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తదుపరి సత్యా నగర్ లోని హరి హర క్షేత్ర దేవాలయం నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఉత్తర ద్వారం ద్వారా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రతినిధులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించి ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ కొత్తపేట డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము బాబు నాయకులు చావా సత్య నాగ దుర్గ ప్రసాద్ నరహరి గౌడ్ పాశం శ్రీకాంత్ ఆలయ ప్రతినిధులు కుందూరు కృష్ణారెడ్డి గోవర్ధన్ అశోక్ మాణిక్ ప్రభు శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : సర్పంచుల హక్కులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను భగ్నం చేస్తూ పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజాము నుంచి కాంగ్రెస్ నాయకులను ఇంటింటికి తిరిగి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం చేపట్టింది.ఈ ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాకుండా పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ సర్పంచుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను ప్రభుత్వం వాడుకుంటూ పంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు. సర్పంచుల హక్కులను కాలరాస్తూ వారు ప్రభుత్వానికి చెప్పుకొనివ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, నాయకులు బైకని నరేందర్, మీనుగు గోపాల్,జక్కలి శ్రీశైలం, చెక్క కిరణ్, రాసమల్ల నరేష్ పాల్గొన్నారు



# ప్రముఖ నటి ఇందిరకు ఘన సన్మానం

నాటక రంగాన్ని పరిరక్షించే కళాకారులకు పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మహతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ నాటక, టీవీ, చలనచిత్ర నటులు ఉప్పలూరి సుబ్బరాయశర్మ జన్మదినం సందర్భంగా రెండు రోజుల పాటు కొనసాగనున్న పంచమ సాంఘిక నాటకోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సద్గురు కళానిలయం సమర్పణలో మునిపల్లె విద్యాధర్ రచన బసవరాజు జయశంకర్ దర్శకత్వంలో కమనీయం నాటిక, శ్రీకృష్ణా తెలుగు థియేటర్స్ ఆధ్వర్యంలో ఏ.యన్ జగన్నాథశర్మ మూల కథ ఆధారంగా కస్తూరి రాజశేఖర్ నాటకీకరణలో డీ.వీ చంద్రశేఖర్ దర్శకత్వంలో పారిజాతం నాటికను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు.




## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : సర్పంచుల హక్కులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను భగ్నం చేస్తూ పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజాము నుంచి కాంగ్రెస్ నాయకులను ఇంటింటికి తిరిగి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం చేపట్టింది.ఈ ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాకుండా పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ సర్పంచుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను ప్రభుత్వం వాడుకుంటూ పంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందని విమర్శించారు. సర్పంచుల హక్కులను కాలరాస్తూ వారు ప్రభుత్వానికి చెప్పుకొనివ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, నాయకులు బైకని నరేందర్, మీనుగు గోపాల్,జక్కలి శ్రీశైలం, చెక్క కిరణ్, రాసమల్ల నరేష్ పాల్గొన్నారు



## మత్యసాద్ స్వామి దేవాలయ ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ జనవరి 2 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని గత నెలలో పల్లెచెల్కతాండ గ్రామంలో పర్యటించి దేవాలయ స్లాబ్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను తప్పకుండా హామీ లను నెరవేరుస్తు ఈరోజు పల్లెచెల్కతాండ ప్రజల ఆహ్వానం మేరకు మత్యసాద్ స్వామి దేవాలయ స్లాబ్ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకేష్, ఎంపీటీసీ అద్దాల రాములు, ఉపసర్పంచ్ సీతారాం, రమేష్,పిరోజ్ నగర్ సర్పంచ్ జంగయ్య, శ్రీను నవీన్,మధు మాజీ సర్పంచ్ శ్రీరాములు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండలో కాంగ్రెస్ సర్పంచ్, ఎంపిటిసి ముందస్తు అరెస్టు

దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామపంచాయతీ లకు నిధులు రాక సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు హైదరాబాద్ లో ఇందిరా పార్కు వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళ్తునారన్న సమాచారంతో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులను, ఎంపీటీసీ లను ముందస్తుగా దేవరకొండ సి ఐ శ్రీనివాసులు,ఎస్ఐలు సతీష్,బాలక్రిష్ణ లు అరెస్ట్ చేసి దేవరకొండ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినవారి లో యూవజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,శకృతండా,గణ్యనయక్ తండా, వడిత్య తండా, గొట్టిముక్కల, కొర్రతండా గ్రామాల సర్పంచులు సీత్య నాయక్,గోపాల్ నాయక్,జగన్ నాయక్,కడారి అయ్యన్న,నార్య నాయక్,లు ఉన్నారు.



## దేవరకొండ పెన్షనర్ భవనంనకు విరాళం

దేవరకొండ జనవరి.02 వార్త మిర్రర్: స్థానిక దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన అభివృద్ధి నిధికి శ్రీమతి బాలమసమ్మ రిటైర్డ్ టీచర్ రూపాయలు 10,116/- జరిగిన సమావేశంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్యలకు అందజేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ మాట్లాడుతూ దాతల సహకారం వెలకట్టలేనిది అన్నారు.ఆదాయపు పన్ను లోకి వచ్చిన పెన్షనర్స్ పన్ను రెండు వాయిదాలలో చెల్లించుటకు ఈ నెల 15 వరకు అవకాశం కలదు. లేకున్నా ఫిబ్రవరి మాసంలో మొత్తము ఒకేసారి పెన్షన్ నుండి కోత విధిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు ఆడిటర్ వనం బుచ్చయ్య, నక్క వెంకటనారాయణ, బాలయ్య పాల్గొన్నారు...

## గీత కార్మికినికి తీవ్ర గాయాలు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని జనగాం గ్రామానికి చెందిన పసుల వెంకటయ్య (55) గీతా వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.వృత్తి రీత్యా ఆదివారం సాయంత్రం చెట్టు గీయడానికి తాటి చెట్టు ను ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడగా వెన్నుపూస, పక్కటెముకులతో తీవ్ర గాయాల పాలయ్యాడు.చికిత్స నిమిత్తం హైదరాబాదులోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పోతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మలహల్ రావు

పరకాల (నడికూడ): వార్త మిర్రర్ : నడికుడ మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకటరామ్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కుడ్ల మలహల్ రావు ను ఎన్నుకోవడం జరిగింది. డాక్టర్ మలహల్ రావు మాట్లాడుతూ. నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తలకు, నియోజకవర్గం ఇన్చార్జి వెంకటరామిరెడ్డి రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**దండోర వేసి చెప్తున్న**

# క్రాంతిజ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అమ్మ జయంతి

## బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ల కార్తీక్‌గౌడ్



సావిత్రి బాయిపూలే జయంతి జనవరి 3 ను భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే ఆమె గొప్పతనం మనం తెలుసు కోవలసిందే... మనదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళలకు మొదటిపాఠశాల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, మనువాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మ్నెట్టమ్నెదటి పాఠశాల ప్రారంభించిన సంస్కర్త సావిత్రిబాయి పూలే . ఈమె భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పులేభార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి భర్తతో 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. సావిత్రి బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న జన్మించింది. ఆమెది రైతుకుటుంబం. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్ నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో , అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతపు మున్నూరు కాపులు వీరికి చుట్టాలు. సావిత్రి బాయి తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహమాడారు. ఆ దంపతులకు స్వంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు. సావిత్రి బాయి "జ్యోతీరావు పూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. 1848 లోనే దేశంలొ విద్యా ఉద్యమం ప్రారంభించిన మ్నెదటి మహిళ ఉపాద్యాయురాలు , దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలోనే 1849లో పూలే, సావిత్రీబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురిచేశారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘన్ని కూడా స్థాపించింది. జెండర్ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ కృషిచేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో "సత్యాన్ని" శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖంగా మరియు వితంతువు పునఃర్వివాహల కొరకు అసమాన బ్రాహ్మనిజ వ్యవస్థకు వ్యతిరేఖంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు.యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్యపర్చి, వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు సావిత్రీబాయి. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారు పూలే. ఈ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువువాతపడిన కుటుంబాలలోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాటశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించినారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లోనే ఆమె తన కవితాసంపుటి 'కావ్యఫూలే'ను ప్రచురించింది. మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించింది. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తకరూపంలో వచ్చాయి. జ్యోతీరావుపూలే. 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలోనుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. పూలే మరణాంతరం సత్యసోధాక్ సమాజ్ భాధ్యతనీ స్వీకరించి నడిపించింది. 1897 లో ప్లేగు వ్యాధి, పూణేనగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తోకల్సి వ్యాధిగ్రస్తులకు సేవ చేసారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకి చెందిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో కబళించింది. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించిండు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము.



**జై పులే జై సావిత్రి భాయ్ పులే**
**బీసీ యువజన సంఘం మునుగోడు**
**నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ల కార్తీక్ గౌడ్**

# రాష్ట్ర ప్రభుత్వ తీరు అప్రజాస్వామికం

- **ఎక్కడికక్కడే కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం**
- **ప్రజాస్వామ్యంలో ఉన్నామా?, పోలీసు స్వామ్యంలో ఉన్నామా??**
- **కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగానే పంచాయితీలకు నిధులు మంజూరు చేయాలి**
- **సర్పంచులకు పూర్తిస్థాయి అధికారాలు కట్టబెట్టాలి**
- **తక్షణమే స్థానిక సంస్థలకు నిధులు అందజేయాలి**
- **పీసీసీ డెలిగేట్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం ఏంటంటూ రాష్ట్ర పిసిసి డెలిగేట్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. పంచాయతీలకు నిధుల సమస్యపై రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ధర్నాకు పీసీసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు . ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారన్న ఆయన, తాము నిరసన తెలియజేస్తే అరెస్టు చేసి, బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు . కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించి, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మౌలిక వసతులకల్పనకు, సిబ్బంది జీత, భత్యాలకు, పంచాయితీల నిర్వహణకు ప్రతి నెల కేటాయించాల్సిన 250 కోట్ల రూపాయలను గత 7 నెలలుగా నిలిపివేసిందన్నారు. పంచాయతీ వ్యవస్థ బలోపేతం కోసం, సర్పంచుల న్యాయమైన డిమాండ్లపై తాము ధర్నా నిర్వహిస్తామంటే పోలీసులకు వచ్చిన అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు . పోలీసులు ఎక్కడికక్కడే కాంగ్రెస్ నేతల్ని అడ్డుకోవడం, గృహనిర్బంధంలో ఉంచడం దారుణమని మండిపడ్డారు . ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతల పోలీసులు మోహరించారని, ఎలాగైనా ధర్నాను భగ్నం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం అని జక్కిడి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు . కాంగ్రెస్ నాయకులెవరూ ఇళ్లల్లీ నుంచి బయటకు రాకుండా అడ్డుకోవాలన్నట్లుగా పోలీసులు వ్యవహరించారని , మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా?, పోలీసు స్వామ్యంలో ఉన్నామా?? అన్నది అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని జక్కిడి విమర్శించారు. సర్పంచులు తాము చేసిన అభివృద్ధి పనుల నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ఇక గ్రామాలలో చేసిన ఏ ఒక్క అభివృద్ధి పనికి కూడా సర్పంచులకు నిధులు చెల్లించలేదని జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా పంచాయితీలకు నిధులను ఇచ్చి, పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులకు పూర్తిస్థాయిలో అధికారాలను కల్పించి నిధులను అందజేయాలన్నారు.

# అభివృద్ధి నిరోధక ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారు: సుర్వీ నర్సింహా గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ గ్రామీణ అభివృద్ధికి అడ్డుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే ఉందని డిసిసి కార్యదర్శి సుర్వీ నరసింహ గౌడ్ అన్నారు. సర్పంచుల నిధుల విడుదలపై ప్రభుత్వం ఆలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో డిసిసి కార్యదర్శి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేశారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ పిలుపుమేరకు సోమవారం ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరించడమే కాకుండా అప్రజాస్వామికంగా నాయకులను ముందస్తు అరెస్టు చేశారన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ హయాంలో గ్రామాలు అభివృద్ధిలో పయనిస్తే కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా సర్పంచుల నిధులు మంజూరిచేసి గ్రామీణాభివృద్ధికి తోడ్పడకపోతే రాబోయేరోజులలో తీవ్ర పరిణామాలు ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లందగిరి భీమయ్య, మునుగోడు నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి, ఊదరి శ్యామ్, కయ్యుమ్, నల్ల నరసింహ, శామకూర రాజయ్య, కడెం లింగస్వామి,, ఎర్రగోని నవీన్, ఊదరి మహేష్, తగరం నాగరాజు, ఎర్ర శంకర్, ఊదరి నరసింహ, పాలమాకుల యాదయ్య, కొండూరు యాదయ్య, రమేష్, చింతల మహేందర్, బోయ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్త కుటుంబానికి పరామర్శ

### కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ డాక్టర్ మడికొండ శీను

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని సిఎస్ఐ కొత్తవాడలో బీఆర్ఎస్ కార్యకర్త ఎలుకటి రవి (వంగపెల్లి) నిన్నరాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందగా సోమవారం విషయం తెలిసిన వెంటనే ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, టిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను ఎలుకటి రవి పార్థివాదేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, శనిగరపు రజిని నవీన్, కారుణ్య యేసు క్యాథలిక్ చర్చి పాథర్. గంగారపు నవీన్, బీఆర్ఎస్ నాయకులు సంఘ పెద్దలు బొచ్చు వెంకటేష్, బొచ్చు కొమురయ్య, మంద విజేందేర్, బొచ్చు శేఖర్, మడికొండ చిన్ని, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు అంజి, బొచ్చు విల్సన్, ఆకునూరి అవినాష్ పాల్గొన్నారు.



## సర్పంచుల సమస్యలపై ద్వాజమెత్తిన కాంగ్రెస్ నాయకులు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామపంచాయతీ లకు నిధులు రాక సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని నేడు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళ్తునారన్న సమాచారంతో కందుకూరు మండలం ఆద్యక్ష్యులు సబావత్ కృష్ణా నాయక్ యూవజన కాంగ్రెస్ ఆద్యక్ష్యులు డిల్లీ. శ్రీదర్ ముదిరాజ్ మైనారిటీ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఆఫ్జల్ బెగ్ మైనారిటీ ఆద్యక్ష్యులు సయ్యద్ ఆజీజ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ తల్లోజు వినోద్ చారి మైనారిటీ నియోజకవర్గం ఉపాద్యాక్ష్యుడు ఎం .డి ఖాజ మెయినోద్దిన్ యుత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల.వేంకటెష్ ఎస్ .టి సెల్ ఆద్యక్ష్యులు సబావత్ గణెష్ నాయక్ ఐ ఎన్ టి యు సి ఆద్యక్ష్యులు నుకం.సురేందర్ యుత్ జనరల్ సెక్రటరీ దంతోజు.నర్సింహ్మ చారి యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎండి సల్మాన్ వరికుప్పల బాబు బుక్క పాండురంగ రెడ్డి ఆలెటి ప్రభాకర్ నయిం పోలమెని.ప్రవీణ్ మహేందర్ రెడ్డిలి ముందస్తు అరెస్ట్ చేసి కందుకూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు



## నిరుపేదల పాలిట ఆపన్న హస్తంగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ లో నివాసం ఉండే బాలాగోని నర్సమ్మ కి అనారోగ్య కారణాలవల్ల ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడ్తున్నా విషయం మట్ట సత్యనారాయణ గౌడ్ రామిడి నర్సిరెడ్డి ద్వారా మంత్రి. పి. సబితా ఇంద్రారెడ్డి కీ తెలుపగా 27500 రూపాయలు మంజూరు చేయించి మంత్రి వారి క్యాంపు ఆఫీస్ లో చెక్కును బాధిత కొడుకు కీ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి మీర్పేట్ మున్సిపల్ ఎస్ టి సెల్ ప్రెసిడెంట్ హాము నాయక్ మీర్పేట్ మున్సిపల్ యూత్ జెనరల్ సెక్రటరీ శిశుపాల్ రెడ్డి,మీర్పేట్ మున్సిపల్ బీసీ సెల్ సెక్రటరీ మట్ట సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు






## ఉత్తరద్వారం దర్శనం చేసుకున్న పండాల రాజశేఖర్ గౌడ్ లత దంపతులు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ఎల్.బినగర్ నియోజక వర్గం హస్తినాపురం డివిజన్ లోని హస్తినాపురం సౌత్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ సిద్దిబుద్ది గణపతి వ్టెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తరద్వారం దర్శనం చేసుకుని ఆ కలియుగ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్ గౌడ్ లత దంపతులు శ్రీ సిద్దిబుద్ది గణపతి వ్టెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం 4.00 గంటల నుండి బారులు తీరారు ఈ సందర్భంగా పండాల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు దంపతులు ఇరువురు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అధ్యక్షులు వి సుబ్బారావు ఉపాధ్యక్షులు పి ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గంటి లక్ష్మణరావు సంయుక్త కార్యదర్శి ఎం నల్లారెడ్డి కోశాధికారి కె జాలా నరసింహులు కార్యవర్గ సభ్యులు ఏ దుర్గయ్య కె చంద్రయ్య పి ప్రహల్లాద టి రామ్ రెడ్డి జై శ్రీరామ్ శాస్త్రి వి శ్రీకృష్ణ జి శ్రీనివాస్ రెడ్డి వి చంద్రకళ వెంకటయ్య కే లక్ష్మీ జాలా నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక


## మండల అధ్యక్షుడిగా బుర్ర రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్‌రావు





పరకాల (నడికుడ) : వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. సోమవారం నడికూడా మండలంలోని నర్సక్క పల్లిలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడమైనది. నడికూడ నూతన మండల అధ్యక్షులుగా బుర్ర దేవేందర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా బోట్ల రవీందర్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దబొన రవీందర్, వీరిని ఇనుగాల వెంకటరామరెడ్డి ప్రకటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇనుగాల మాట్లాడుతూ. పార్టీ కోసం పనిచేసే వారిని తాను ఎప్పుడూ మర్చిపోను అని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు కార్యకర్తలు మండల కమిటీకి సహకరించాలని ఆయన సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావ్, పరకాల కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,హన్మకొండ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ రంజాన్ అలీ ,చర్లపల్లి సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి ,నాగారం సర్పంచ్ కటుకూరి దేవేందర్ రెడ్డి ,జిల్లా యూత్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత - మల్లారెడ్డి ,దామెర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి,ఆత్మకూర్ మండల అధ్యక్షులు కమలాపురం రాజు ,పరకాల పట్టన సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ,వరంగల్ జిల్లా ఎస్సీ, సెల్ ఉప అధ్యక్షులు దుపాకి సంతోష్ ,సిటీ కాంగ్రెస్ ఓ .రాజు 15వ డివిజన్ ఎలగొండ ప్రవీణ్, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు చందుపట్ల రాజిరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షా ,కార్యదర్శులు ,యూత్ కాంగ్రెస్ నాయకులూ ,కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు .

# జి ఓ.118 ప్రకారం రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారించాలని ముఖ్యమంత్రిని కోరిన సుధీర్‌రెడ్డి



రంగారెడ్డీ రూరల్.. వార్త మిర్రర్ : ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నూతన సంవత్సరం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి కి పలు సమస్యలను వివరించారు. దశాబ్దాల కాలంగా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్ జి ఓ.118 ప్రకారం రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారం చేస్తున్నట్లు తెలపడం జరిగింది. అయితే అట్టి %+.ా%.118 నందు కొన్ని సవరణలు చేయాలని కోరారు. దానిలో భాగంగా ఓపెన్ ప్లాట్స్ ఉన్న వారికి కూడా రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. అలాగే కొంతమంది నోటరీ ద్వారా ఇండ్లు కొనుగోలు చేయడం జరిగింది.కావున నోటరీ డాక్యుమెంట్ ఉన్న వారికి కూడా రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. అలాగే విదేశాల్లో ఉన్న వారికి కూడా ఆన్లైన్ లేదా వారి బంధువులు ద్వారా నమోదు చేసుకునే విధంగా అనుమతి ఇవ్వాలని కోరారు. మరో పది పదిహేను కాలనీల పేర్లు కూడా నమోదు చేయాలని కోరారు. అలాగే ఫ్రూట్ మార్కెట్ రెండు ఎకరాల స్థలంలో 3000 గజాల స్థలంలో పోలీస్ స్టేషన్ 1200 గజాల స్థలంలో సబ్ స్టేషన్ 3000 గజాల స్థలంలో పార్క్ 500 గజాల స్థలంలో వాటర్ రిజర్వాయర్ 1500 గజాల స్థలంలో ఫైర్ ఇంజన్ కోసం జీ.ఓ.ఇవ్వాలని కోరారు. ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ మరియు నాగోల్ నందు నూతనంగా ఎర్పాటు కాబోతున్న పోలీస్ స్టేషన్ గురించి స్థలాల మంజూరు కోసం జీ.ఓ. ఇవ్వాలని కోరారు.వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కనే ఉన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ని మరియు పలువురు అధికారులను పిలిపించి వెంటనే అట్టి జీ.ఓ. విడుదల చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అట్టి జీ.ఓ. రావడం వల్ల రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుంది అని తెలిపారు.

# పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి



పరకాల : వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నుకోవడమైనది. పరకాల రూరల్ మండల అధ్యక్షులుగా కటుకూరి దేవేందర్ రెడ్డి ను ఇనుగాల వెంకటరామిరెడ్డి ప్రకటించారు. సందర్భంగా ఎన్నికల మాట్లాడుతూ. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని, రానున్న రోజుల్లో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావ్,నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,హన్మకొండ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ రంజాన్ అలీ ,చర్లపల్లి సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి , జిల్లా యూత్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,రాయపర్తి ఎంపీటీసీ శ్రీలత - మల్లారెడ్డి ,దామెర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి,ఆత్మకూర్ మండల అధ్యక్షులు కమలాపురం రాజు ,పరకాల పట్టన సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ,పార్టీ పరకాల మండల సమన్వయకర్త నలుబాల కిష్టయ్య మరియు పరకాల టౌన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దుబాసి వెంకటస్వామి, పరకాల మాజీ ఉప సర్పంచ్ మంద రాంచందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి,నాగారం గ్రామకమిటీ అధ్యక్షులు దాసరి బిక్షపతి, జిల్లా SC, సెల్ ఉప అధ్యక్షులు దుపాకి సంతోష్ ,సిటీ కాంగ్రెస్ ఓ .రాజు 15వ డివిజన్ ఎలగొండ ప్రవీణ్, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు చందుపట్ల రాజిరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షా ,కార్యదర్శులు ,యూత్ కాంగ్రెస్ నాయకులూ ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వ తీరు అప్రజాస్వామికం

**ఎక్కడికక్కడే కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం**

**ప్రజాస్వామ్యంలో ఉన్నామా?, పోలీసు స్వామ్యంలో ఉన్నామా??**

**కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగానే పంచాయితీలకు నిధులు మంజూరు చేయాలి**

**సర్పంచులకు పూర్తిస్థాయి అధికారాలు కట్టబెట్టాలి**

**తక్షణమే స్థానిక సంస్థలకు నిధులు అందజేయాలి**

**పీసీసీ డెలిగేట్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి**



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : ప్రజా సమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం ఏంటంటూ రాష్ట్ర పిసిసి డెలిగేట్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. పంచాయతీలకు నిధుల సమస్యపై రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ధర్నాకు పీసీసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు . ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారన్న ఆయన, తాము నిరసన తెలియజేస్తే అరెస్టు చేసి, బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు . కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించి, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మౌలిక వసతులకల్పనకు, సిబ్బంది జీత, భత్యాలకు, పంచాయితీల నిర్వహణకు ప్రతి నెల కేటాయించాల్సిన 250 కోట్ల రూపాయలను గత 7 నెలలుగా నిలిపివేసిందన్నారు. పంచాయతీ వ్యవస్థ బలోపేతం కోసం, సర్పంచుల న్యాయమైన డిమాండ్లపై తాము ధర్నా నిర్వహిస్తామంటే పోలీసులకు వచ్చిన అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు . పోలీసులు ఎక్కడికక్కడే కాంగ్రెస్ నేతల్ని అడ్డుకోవడం, గృహనిర్బంధంలో ఉంచడం దారుణమని మండిపడ్డారు . ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతల పోలీసులు మోహరించారని, ఎలాగైనా ధర్నాను భగ్నం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం అని జక్కిడి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు . కాంగ్రెస్ నాయకులెవరూ ఇళ్లల్లీ నుంచి బయటకు రాకుండా అడ్డుకోవాలన్నట్లుగా పోలీసులు వ్యవహరించారని , మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా?, పోలీసు స్వామ్యంలో ఉన్నామా?? అన్నది అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని జక్కిడి విమర్శించారు. సర్పంచులు తాము చేసిన అభివృద్ధి పనుల నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ఇక గ్రామాలలో చేసిన ఏ ఒక్క అభివృద్ధి పనికి కూడా సర్పంచులకు నిధులు చెల్లించలేదని జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా పంచాయితీలకు నిధులను ఇచ్చి, పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులకు పూర్తిస్థాయిలో అధికారాలను కల్పించి నిధులను అందజేయాలన్నారు.

# జిల్లా న్యాయాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్‌రావు



యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి. బాల భాస్కర్ రావు కోరారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. మొదట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ బుయాన్ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి. నవీన్ కుమార్ మరియు హై కోర్ట్ న్యాయమూర్తుల సమక్షములో తెలంగాణ వ్యాప్తంగా వర్చ్యువల్(ఆన్ లైన్) పద్ధతిలో ప్రారంభించారు. సంస్థ ద్వారా న్యాయసహాయం, లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం, ప్రీ లీటిగేషన్ ద్వారా వివాదాలు పరిష్కారం జిల్లాలోనే న్యాయ సేవలు చేరువలో ఉండును అని న్యాయమూర్తులు తెలిపారు.కార్యక్రమంలో యాదాద్రి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర రావు, ఇంచార్జి కార్యదర్శి మరియు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, న్యాయమూర్తులు, ప్రభుత్వ న్యాయవాది ఎన్. అంజయ్య, జిల్లా కోర్టు పి. పి. జి. శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. కేశవ రెడ్డి, కార్యదర్శి పి. రాంరెడ్డి న్యాయవాదులు, బాలల సంక్షేమ శాఖ చైర్మన్ జయశ్రీ, సభ్యులు ఎర్ర శివరాజ్,కూనగళ్ళ మల్లేశం, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేష్,కానుగంటి శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

### కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 11వ వార్డులో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం వార్డు పరిధిలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించారు.వార్డు పరిధిలో సుమారు 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు.



## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఆకుల, బేర

**వైకుంఠ ఏకాదశి సందర్బంగా శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ,కాశి విశ్వేశ్వరుడు,నారాయణుడి దేవాలయం లో ఉత్తర ద్వార దర్శనం ఫౌండర్ ట్రస్టిస్ ఆకుల అరవింద్ కుమార్, బేర బాలకిషన్, ప్రధాన అర్చకులు సాయి కృష్ణ అనేక మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు**

**- సరూర్ నగర్, వార్త మిర్రర్**



## కన్నులపండువగా ముక్కోటి ఏకాదశి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన నిర్వహించారు.దేవాలయ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్ రెడ్డి ఉమా దంపతులు పూజ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారు జామున మూలస్వామికి పంచామృత అభిషేకం విశేష పుష్పఅలంకరణ తులసి పుష్పఅర్చన చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాశం సంజయ్ దంపతులు సుర్కంటి కనకా రెడ్డి కనుగు శేఖర్ కోసనం రామ్‌రెడ్డి దేవాలయ ప్రధాన అర్చకులు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా ఆదిమహావిష్ణు బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం నాగారం గ్రామంలోని ఆదిమహావిష్ణు బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవాలయ ఛైర్మెన్ వరకాంతం జంగారెడ్డి పుష్పలత దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున మూలస్వామికి పంచామృత అభిషేకం విశేష పుష్పఅలంకరణ తులసి పుష్పఅర్చన చేశారు.

# ఆరంభం అదిరింది

## కొత్త ఏడాదికి లాభాలతో స్టాక్ మార్కెట్లు స్వాగతం

## సెన్సెక్స్ 327, నిఫ్టీ 92 పాయింట్లు వృద్ధి

ముంబై, జనవరి 2: దేశీయ స్టాక్ మార్కె ట్లు కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికాయి. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సోమవారం భారీ లాభాలను అందుకున్నాయి. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 327.05 పాయింట్లు లేదా 0.54 శాతం ఎగిసి 61,167.79 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 92.15 పాయింట్లు లేదా 0.51 శాతం పుంజుకొని 18,197.45 వద్ద నిలిచింది. సానుకూల స్థూల ఆర్థిక గణాంకాలు, ఐరోపా స్టాక్ మార్కెట్ల లాభాలు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038